పసిడి, చమురు పైపైకే..

వచ్చే ఏడాది డిసెంబర్‌లో ఔన్స్ బంగారం 3,150 డాలర్లకు

బ్యారెల్ చమురు ధర 100 డాలర్లకు • గోల్డ్‌మన్ సాచ్స్ అంచనా • ఎగదోయనున్న ఆందోళనకర పరిస్థితులు



ధరల పెరుగుదలకు కారణాలు

- ద్రవ్యోల్బణం
- స్టాక్ మార్కెట్లలో ఒడిదొడుకులు
- పెరుగుతున్న ఉద్రిక్తతలు
- సెంట్రల్ బ్యాంకుల నుంచి బంగారానికి అధిక డిమాండ్
- అమెరికాలో ఆర్థిక అస్థిరతలు
- సుంకాలు-వాణిజ్య యుద్ధాలు
- ఆయా దేశాల జీడీపీ అంచనాలు

న్యూఢిల్లీ, నవంబర్ 27: అంతర్జాతీయ మార్కెట్‌లో బంగారం, ముడి చమురు ధరలు వచ్చే ఏడాది ఆఖరుకల్లా భారీగా పెరుగవచ్చని ప్రముఖ ఆర్థిక సేవల సంస్థ గోల్డ్‌మన్ సాచ్స్ అంచనా వేస్తున్నది. ఈ క్రమంలోనే ఔన్స్ పసిడి విలువ 2025 డిసెంబర్ నాటికి ఏకంగా 3,150 డాలర్లను తాకవచ్చని చెప్తున్నది. ఇది ప్రస్తుతంతో పోల్చితే 19 శాతం ఎక్కువ కావడం గమనార్హం. గ్లోబల్ మార్కెట్‌లో ఇప్పుడు ఔన్స్ 2,550 డాలర్ల వద్ద ఉన్నది. కాగా, అంచనా నిజమైతే భారతీయ మార్కెట్లో తులం బంగారం లక్ష దాటేయడం ఖాయం. ఇక బ్యారెల్ క్రూడాయిల్ రేటు 100 డాలర్లకు చేరవచ్చని అంటున్నది. ఇప్పుడిది 70 డాలర్లలో ఉన్నది.

ఇదీ సంగతి..

ప్రపంచవ్యాప్తంగా నెలకొనే ప్రతికూల పరిస్థితులు.. ఓవైపు మదుపరులను, మరోవైపు డిమాండ్‌ను ప్రభావితం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే సురక్షిత మదుపు సాధనమైన బంగారంతోనే తమ పెట్టుబడులకు రక్షణ అని మెజారిటీ ఇన్వెస్టర్లు భావిస్తున్నారు. అందుకే ద్రవ్యోల్బణం పెరుగుతున్నా, స్టాక్ మార్కెట్లు పతనమవుతున్నా, యుద్ధ మేఘాలు కమ్ముకుంటున్నా, అధికారాలు మారి వ్యాపార-వాణిజ్య పరిస్థితులు దిగజారినా.. వెంటనే పెట్టుబడులను గోల్డ్ వైపునకు మళ్లిస్తున్నారు. వచ్చే ఏడాదిలో ఇలాంటి ఘటనలకు ఎక్కువగానే ఆస్కారముందని, పుత్తడి ధరలు ఆల్‌టైమ్ హైల్లోకి చేరడం ఖాయమన్న అభిప్రాయాలు గట్టిగా వ్యక్తమవుతున్నాయిప్పుడు. ఇక పశ్చిమాసియా దేశాల్లో ఉద్రిక్తతలు క్రూడాయిల్ ధరల్ని సహజంగానే ఎగదోస్తాయి. ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య ఇబ్బందికర వాతావరణం తప్పక ముడి చమురును ఖరీదెక్కిస్తుందని అంటున్నారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, దీనిపై ఐరోపా దేశాల వైఖరి, డొనాల్డ్ ట్రంప్ నాయకత్వంలో అమెరికా తీసుకునే నిర్ణయాలు, చైనాతో సుంకాల పోరు ఇలా అనేకాంశాలతో క్రూడ్ సెంచరీ కొడుతుందన్న అంచనాలు పుష్కలంగా వస్తున్నాయి.

అమెరికానే..

అటు బంగారం కావచ్చు, ఇటు ముడి చమురు కావచ్చు.. ఈ రెండు కమోడిటీ మార్కెట్లను అమితంగా ప్రభావితం చేస్తున్నది అమెరికా ప్రభుత్వ నిర్ణయాలు, ఆ దేశ ఆర్థిక పరిస్థితులే. వచ్చే ఏడాది జనవరిలో అగ్రరాజ్యంలో అధికార మార్పిడి జరుగనున్నది. ట్రంప్ అధ్యక్షుడు కానున్నారు. దీంతో ట్రంప్ దుందుడుకు వైఖరి, ఇప్పటికే బలహీనంగా ఉన్న అమెరికా ఆర్థిక వ్యవస్థ.. గోల్డ్, క్రూడ్ రేట్లను అమాంతం పెంచేస్తాయన్న అంచనాల్ని గోల్డ్‌మన్ సాచ్స్ వేస్తున్నది. ద్రవ్యోల్బణం భయాలు, ఆర్థిక ఇబ్బందులు గోల్డ్ ఈటీఎఫ్‌లకు డిమాండ్‌ను పెంచుతాయని, ముఖ్యంగా అమెరికా రుణ భారం.. అమెరికాసహా అన్ని దేశాల సెంట్రల్ బ్యాంకులను బంగారం కొనుగోళ్లకు ఉసిగొల్పవచ్చని గోల్డ్‌మన్ సాచ్స్ చెప్తున్నది. ఇక ఫెడరల్ రిజర్వ్ వడ్డీరేట్లు.. బాండ్, స్టాక్ మార్కెట్లను ఎక్కువగా ప్రభావితం చేస్తాయన్నది తెలిసిందే. దీంతో విదేశీ మదుపరుల పెట్టుబడుల తీరు కూడా ప్రధానం కానున్నది. కరెన్సీ మార్కెట్‌లో డాలర్ విలువ కదలికల్నీ తక్కువగా చూడలేం. కాగా, ఇరాన్‌కు చమురు సరఫరాపై ట్రంప్ సర్కారు వ్యవహార శైలి, హార్ముజ్ జలసంధి మూసివేత తదితర అంశాలు ముడి చమురు ధరలకు రెక్కల్ని తొడుగుతాయని సాచ్స్ చెప్తున్నది.

పెరిగిన బంగారం ధర

వరుసగా రెండు రోజులు భారీగా పతనమైన బంగారం ధరలు బుధవారం కోలుకున్నాయి. హైదరాబాద్‌లో తులం 24 క్యారెట్ రేటు రూ.270 పెరిగి రూ.77,510గా ఉన్నది. సోమ, మంగళవారాల్లో రూ.24,00 పడిపోయిన విషయం తెలిసిందే. 22 క్యారెట్ రూ.250 అందుకుని రూ.71,050 వద్ద నిలిచింది. ఇక ఢిల్లీలో 10 గ్రాములు 24 క్యారెట్ పుత్తడి విలువ రూ.650 పుంజుకొని రూ.78,800 పలికింది. కాగా, వెండి ధరల విషయానికొస్తే.. ఈ ఒక్కరోజే కిలో రూ.5,200 ఎగబాకి రూ.95,800లకు చేరింది. అంతర్జాతీయంగా అనుకూల పరిస్థితులు, స్థానిక జ్యుయెల్లర్స్ నుంచి పెరిగిన డిమాండే కారణమని అంటున్నారు.

టెల్కోల అప్పు 4 లక్షల కోట్లు

న్యూఢిల్లీ, నవంబర్ 27: దేశీయ టెలికం సంస్థలు రుణాలతో సతమతమవుతున్నాయి. 2023-24 ఆర్థిక సంవత్సరం చివరినాటికి నాలుగు టెలికం సంస్థల అప్పు రూ.4,09,905 కోట్లుగా ఉన్నట్టు పార్లమెంట్‌కు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. లోకసభలో సభ్యుడు అడిగిన ప్రశ్నకు కేంద్ర కమ్యూనికేషన్ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ లిఖిత పూర్వక సమాధానం ఇచ్చారు. వొడాఫోన్ ఐడియా అత్యధికంగా రూ.2.07 లక్షల కోట్లు రుణం ఉండగా, భారతీ ఎయిర్‌టెల్ రూ.1.25 లక్షల కోట్లు, జియోకు రూ.52,740 కోట్లు, బీఎస్ఎన్ఎల్ అప్పు రూ.28,092 కోట్లుగా ఉన్నట్టు చెప్పారు. 2021-22లో బీఎస్ఎన్ఎల్‌కు రూ.40,400 కోట్ల రుణం ఉండగా, కేంద్ర ప్రభుత్వం పలుదఫాలుగా ప్రకటించిన పునరుద్ధరణ ప్యాకేజీతో కంపెనీ రుణం రూ.28,092 కోట్లకు తగ్గినట్టు మంత్రి చెప్పారు. అలాగే బీఎస్ఎన్ఎల్‌కి 4జీ/5జీ స్పెక్ట్రం కేటాయించడానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిందన్నారు.

80 వేల పైకి సెన్సెక్స్

ముంబై, నవంబర్ 27: దేశీయ స్టాక్ మార్కెట్లు మళ్లీ లాభాల్లోకి వచ్చాయి. గత కొన్నిరోజులుగా భారీగా నష్టపోయిన అదానీ గ్రూపు షేర్లు తిరిగి లాభాల్లోకి రావడం, విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు భారీగా నిధులు కుమ్మరించడంతో సూచీలు తిరిగి లాభాల్లోకి రాగలిగాయి. ఇంట్రాడేలో 500 పాయింట్లకు పైగా పెరిగిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు మార్కెట్ ముగిసే సమయానికి 230.02 పాయింట్లు అందుకొని తిరిగి 80 వేల పైకి 80,234.08కు చేరుకున్నది. మరో సూచీ నిఫ్టీ సైతం 80.40 పాయింట్లు అందుకొని 24,274.90 వద్ద నిలిచింది. 24,354 గరిష్ఠ స్థాయి నుంచి 24,145 కనిష్ఠ స్థాయిలో కదలాడిన నిఫ్టీ చివరకు 80 పాయింట్లకు పైగా లాభపడింది. మధ్యాహ్నం వరకు తీవ్ర ఊగిసలాటలో కదలాడిన సూచీలకు ఆ తర్వాత అంతర్జాతీయ మార్కెట్ల నుంచి వచ్చిన సానుకూల అంశాలు జోష్ పెంచాయి. ఫలితంగా భారీ లాభాలవైపు కదంతొక్కాయి.

ఎలక్ట్రిక్ యాక్టివా వచ్చేసింది..

బెంగళూరు, నవంబర్ 27: ఎట్టకేలకు యాక్టివా ఈ-స్కూటర్ మార్కెట్లోకి అందుబాటులోకి రాబోతున్నది. దేశవ్యాప్తంగా ఈ-స్కూటర్లకు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని హోండా మోటర్‌సైకిల్ గతంలోనే యాక్టివాను ఈ-స్కూటర్ రూపంలో విడుదల చేయబోతున్నట్లు ప్రకటించింది. జనవరి 1 నుంచి ఈ-స్కూటర్ కోసం బుకింగ్‌లు ఆరంభించనున్న సంస్థ..ఫిబ్రవరి నుంచి డెలివరీ చేయనున్నట్లు ప్రకటించింది. ఇందుకు సంబంధించి బెంగళూరు వేదికగా రెండు రకాలుగా ఈ-స్కూటర్లను ప్రదర్శించింది. యాక్టివా ఈ, క్యూసీ1 పేర్లతో వీటిని విడుదల చేసింది. ధర వివరాలు మాత్రం సంస్థ వెల్లడించలేదు.

ఒత్తిడిలో పౌల్ట్రీ పరిశ్రమ

- కేంద్ర ప్రభుత్వం చేయూతనివ్వాలి
- పౌల్ట్రీ ఇండియా అధ్యక్షుడు ఉదయ్ సింగ్
- మొదలైన పౌల్ట్రీ ఇండియా ఎగ్జిబిషన్ 16వ ఎడిషన్

మాదాపూర్, నవంబర్ 27: దేశ ఆహార భద్రత, గ్రామీణ ఉపాధికి కీలకంగా ఉన్న పౌల్ట్రీ పరిశ్రమ ప్రస్తుతం తీవ్ర ఒత్తిడిలో ఉన్నదని పౌల్ట్రీ ఇండియా అధ్యక్షుడు ఉదయ్ సింగ్ అన్నారు. హైదరాబాద్‌లోని మాదాపూర్‌లోగల హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో పౌల్ట్రీ ఇండియా ఎగ్జిబిషన్ 16వ ఎడిషన్‌ను ఐపీఈఎంఏతో కలిసి నిర్వహిస్తున్నారు. మూడు రోజుల ఈ ఎగ్జిబిషన్ బుధవారం మొదలైంది. దీనికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఉదయ్ సింగ్ మాట్లాడుతూ.. ఏటా దేశ జీడీపీకి రూ.1.35 లక్షల కోట్ల సహకారాన్ని పౌల్ట్రీ ఇండస్ట్రీ అందిస్తున్నదన్నారు. లక్షలాది మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాల్నీ కల్పిస్తున్నదని, అలాంటి ఈ పరిశ్రమ.. ముడిసరుకు వ్యయాలు పెరగడం వల్ల కుదేలవుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. మొక్కజొన్న, సోయా వంటి దాణా ఉత్పత్తులతోపాటు పౌల్ట్రీ ఇండస్ట్రీ పరికరాలపై జీఎస్టీ భారం పెరిగిపోయిందని, దీన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు. రుణ లభ్యతనూ పెంచాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. అలాగే వ్యాక్సిన్ దిగుమతులకు సత్వర అనుమతులివ్వాలన్న ఆయన.. పిల్లల్లో పోషకాహార లోపం సమస్యను అధిగమించడానికి దేశవ్యాప్తంగా పాఠశాలల భోజన కార్యక్రమాలలో గుడ్డును చేర్చాలనీ కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారందాకా కొనసాగనున్న ఈ ఎక్స్‌పోకు 40 వేలకుపైగా సందర్శకులు వస్తారని నిర్వాహకుల అంచనా.

తెలంగాణతో దోస్తీకి బల్గేరియా ఆసక్తి

హైదరాబాద్, నవంబర్ 27(నమస్తే తెలంగాణ): తెలంగాణతో వాణిజ్య, సాంస్కృతిక రంగాల్లో ద్వైపాక్షిక సంబంధాలు నెలకొల్పేందుకు బల్గేరియా ఆసక్తితో ఉన్నదని భారత్‌లో ఆ దేశ రాయబారి డా.నికోలాయ్ యాంకోవ్ వెల్లడించారు. బుధవారం ఆయన సచివాలయంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఇరు దేశాల మధ్య వాణిజ్య, పారిశ్రామిక పెట్టుబడులకు సంబంధించి ఒక కామన్ ప్లాట్‌ఫామ్ ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనను మంత్రి అంగీకరించారు. నూతన ఆవిష్కరణలు, ఫార్మా, లైఫ్‌సైన్సెస్‌లో తమ రాష్ట్రంలో అద్భుతమైన ఎకోసిస్టమ్‌ను అందుబాటులోకి తీసుకొచ్చామని శ్రీధర్ బాబు ఆయనకు వివరించారు. త్వరలో ఇరు దేశాల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసి చర్చలు జరిపాలని శ్రీధర్ బాబు చేసిన ప్రతిపాదనకు నికోలాయ్ సంసిద్ధత వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ఆ దేశపు గౌరవ కాన్సులేట్, సుచిర్ ఇండియా ఇన్‌ఫ్రా సీఈవో డా.కిరణ్ కుమార్ కూడా హాజరయ్యారు.

ముందుకు సాగని జాతీయ రహదారులు

- భూసేకరణ పూర్తయ్యాకే పరిహారం చెల్లిస్తామంటున్న ఎన్‌హెచ్‌ఏఐ
- డబ్బులు ఇవ్వకపోతే భూములు ఎలా ఇస్తారంటున్న రాష్ట్ర ప్రభుత్వం
- ఇరు పక్షాల మధ్య ఎడతెగని పంచాయితీ

హైదరాబాద్, నవంబర్ 27 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో జాతీయ రహదారుల కోసం చేపట్టిన భూసేకరణ వ్యవహారం మరింత జటిలంగా మారింది. లగచర్ల ఘటన నేపథ్యంలో ప్రభుత్వం నష్టపరిహారాన్ని పెంచి చెల్లిస్తామని చెప్తున్నా భూములు ఇచ్చేందుకు రైతులు ముందుకు రావడంలేదు. రైతుల నుంచి అడుగడుగునా వ్యతిరేకత వ్యక్తమవుతుండటంతో జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్‌ఏఐ) అప్రమత్తమైంది. భూసేకరణ ప్రక్రియ పూర్తయ్యాకే నష్టపరిహారం చెల్లించాలని నిర్ణయించినట్టు ఆర్‌అండ్‌బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి స్పష్టం చేయడంతో.. రైతులకు అడ్వాన్సులు చెల్లించకపోతే భూములు ఎలా ఇస్తారని ఆయన ప్రశ్నిస్తున్నారు. దీంతో అవార్డ్ అయిన భూములను కూడా ఇంకా ఎన్‌హెచ్‌ఏఐ స్వాధీనం చేసుకోలేదు. రీజినల్ రింగ్ రోడ్డు (ట్రిపుల్‌ఆర్) సహా ఇతర జాతీయ రహదారుల నిర్మాణానికి ఎన్‌హెచ్‌ఏఐ భూసేకరణ చేపట్టిన విషయం విదితమే. అందుకు అవసరమైన భూములను రాష్ట్ర ప్రభుత్వం సేకరిస్తే ఎన్‌హెచ్‌ఏఐ నష్ట పరిహారం చెల్లిస్తుంది. ట్రిపుల్‌ఆర్ విషయంలో కూడా ఇదే విధానం అమలవుతున్నప్పటికీ నష్టపరిహారంలో సగభాగాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరించేలా ఒప్పందం కుదిరింది. ఈ నేపథ్యంలో ట్రిపుల్‌ఆర్ కోసం సేకరించాల్సిన భూముల్లో ఇప్పటికే 95% భూములకు అవార్డ్‌లు పాస్ చేసినప్పటికీ నష్టపరిహారం చెల్లింపు ఇంకా పెండింగులోనే ఉన్నది. మిగిలిన 5% కూడా పూర్తయితే ఒకేసారి మొత్తం నష్టపరిహారాన్ని చెల్లిస్తామని ఎన్‌హెచ్‌ఏఐ చెప్తుండగా.. అవార్డ్ పాస్ అయిన భూములకు వెంటనే నష్టపరిహారం చెల్లించి, టెండర్ల ప్రక్రియ ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వం కోరుతున్నది. ఈ వాద ప్రతివాదనల వల్ల ట్రిపుల్‌ఆర్ ప్రాజెక్టు తోపాటు ఇతర రహదారుల పనులు కూడా ముందుకు సాగడంలేదు.

మన్నెగూడ రహదారికి మోక్షమెప్పుడో?

హైదరాబాద్-మన్నెగూడ సెక్షన్ (ఎన్‌హెచ్-163) పనులకు అగ్రిమెంట్ జరిగి మూడేండ్లు అవుతున్నా పనుల పురోగతి మాత్రం 'ఎక్కడ వేసిన గొంగళి అక్కడే' అన్నట్టుగా ఉన్నది. 46 కి.మీ. పొడవైన ఈ రహదారి నిర్మాణానికి అవసరమైన భూముల్లో ఇప్పటికే 92% సేకరణ పూర్తయింది. మిగిలిన 8% భూసేకరణ మాత్రమే మిగిలి ఉన్నప్పటికీ మొత్తం రోడ్డు నిర్మాణ పనులను పెండింగ్‌లో పెట్టడం ఏమిటని మంత్రి కోమటిరెడ్డి ఇటీవల ఎన్‌హెచ్‌ఏఐ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

గౌరెల్లి-వలిగొండ రహదారి

గౌరెల్లి-వలిగొండ (ఎన్‌హెచ్-930పీ) రహదారి నిర్మాణంలోనూ భూసేకరణ సమస్యగా మారింది. ఈ రహదారి నిర్మాణం పూర్తయితే హైదరాబాద్-భద్రాచలం మధ్య ప్రయాణ దూరం దాదాపు 150 కి.మీ. తగ్గుతుంది. కానీ, ఈ మార్గం నిర్మాణానికి కొంత మేర అటవీ భూములను సేకరించాల్సి ఉండటం, భూములు కోల్పోతున్నవారికి నష్ట పరిహారం చెల్లింపు పెండింగ్‌లో ఉండటంతో పనులు ముందుకు సాగడం లేదు.

హైదరాబాద్-శ్రీశైలం రహదారి

హైదరాబాద్-శ్రీశైలం (ఎన్‌హెచ్-765) రహదారి అభివృద్ధిలో భాగంగా తుక్కుగూడ-డిండి మధ్య నిర్మించతలపెట్టిన రోడ్డుకు రాష్ట్ర ప్రభుత్వం అలైన్‌మెంట్‌ను ఖరారు చేయాల్సి వుంది. ఈ రహదారిని విస్తరణకు మిషన్ భగీరథ పైప్‌లైన్లు అడ్డంకిగా మారడంతో ప్రత్యామ్నాయంగా గ్రీన్‌ఫీల్డ్ రహదారిని నిర్మించేందుకు ప్రణాళికలు రూపొందించారు. అందు కోసం రైతుల నుంచి భారీగా భూములు సేకరించాల్సి ఉంటుంది. దాదాపు 65 కి.మీ. పొడవున నిర్మించ తలపెట్టిన శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్‌కు సైతం భారీగా అటవీ భూములను సేకరించాల్సి ఉన్నది. ఆ భూములకు ప్రత్యామ్నాయంగా అటవీశాఖకు వేరే భూములు అప్పగించాల్సి ఉంటుంది.

నత్తనడకన సాగుతున్న ఇతర రహదారులు

ఆర్‌అండ్‌బీ శాఖ పరిధిలోని జాతీయ రహదారుల్లో ఖమ్మం-కురవి (ఎన్‌హెచ్-365ఏ) పనులకు కూడా భూసేకరణ అడ్డంకిగా మారింది. మద్నూర్-బోధన్ (ఎన్‌హెచ్-161బీబీ), సిరోంచ-ఆత్మకూర్(ఎన్‌హెచ్-353సీ) రహదారుల భూసేకరణ కూడా పూర్తికాలేదు. 2024-25 వార్షిక ప్రణాళికలో పేర్కొన్న 13 రోడ్లలో నిజామాబాద్-జగదల్‌పూర్ (ఎన్‌హెచ్-63), కొత్తగూడెం బైపాస్ (ఎన్‌హెచ్-30), హుజూర్‌నగర్ బైపాస్ (ఎన్‌హెచ్-167), ఖమ్మం బైపాస్ (ఎన్‌హెచ్-163జీ), హైదరాబాద్-పాలపట్నం(ఎన్‌హెచ్-163)లోని మేజర్ బ్రిడ్జీలతోపాటు నకిరేకల్-దామరచర్ల (ఎన్‌హెచ్-365) తదితర రోడ్ల నిర్మాణానికి డీపీఆర్‌లు రూపొందించాల్సి ఉన్నది.

శివారెడ్డిపై కేసును ఉపసంహరించుకోవాలి

టీయూడబ్ల్యూజే, టీఈఎంజేయూ డిమాండ్

హైదరాబాద్, నవంబర్ 27 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో మీడియా సంస్థలు, జర్నలిస్టులపై కేసులు భావప్రకటన స్వేచ్ఛకు విరుద్ధమని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(టీయూడబ్ల్యూజే) రాష్ట్ర అధ్యక్షుడు అల్లం నారాయణ, ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్ అభిప్రాయపడ్డారు. వార్తలు రాసి, ప్రసారం చేసే జర్నలిస్టులపై ఉద్దేశపూర్వకంగా తప్పుడు కేసులు పెట్టించడం సరికాదని పేర్కొన్నారు. ప్రసారమైన వార్తపై ఏమైనా సందేహాలు ఉన్నా, తప్పుడు వార్తగా భావించినా.. వాటిని ఖండించాలి తప్ప, కేసులు పెట్టడం ఏమాత్రం సమంజసం కాదన్నారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. తాజాగా సీనియర్ జర్నలిస్టు శివారెడ్డిపై ములుగు జిల్లాలో కేసు నమోదు చేయడాన్ని టీయూడబ్ల్యూజే తీవ్రంగా ఖండిస్తున్నట్టు తెలిపారు. శివారెడ్డిపై కేసును వెంటనే ఉప సంహరించుకోవాలని టీయూడబ్ల్యూజేతోపాటు తెలంగాణ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టు యూనియన్(టీఈఎంజేయూ) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు విష్ణువర్ధన్‌రెడ్డి, రమణకుమార్ డిమాండ్ చేశారు.

రాష్ట్ర సర్కారు వల్లే ఎన్‌డీఎస్‌ఏ రిపోర్ట్‌లో జాప్యం

- కేంద్ర జలశక్తి సలహాదారు వెదిరె శ్రీరామ్

హైదరాబాద్, నవంబర్ 27 (నమస్తే తెలంగాణ): మేడిగడ్డ బరాజ్‌లోని పిల్లర్ కుంగుబాటుపై నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ(ఎన్‌డీఎస్‌ఏ) నివేదిక సమర్పించడంలో జాప్యానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమే కారణమని కేంద్ర జలశక్తిశాఖ సలహాదారు వెదిరె శ్రీరామ్ స్పష్టంచేశారు. ఎన్‌డీఎస్‌ఏ నిర్దేశించిన పరీక్షల రిపోర్టులను రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వలేదని వెల్లడించారు.

యాంటీబయాటిక్స్ అక్రమ తయారీ

గజ్వేల్/మర్కూక్, నవంబర్ 27: సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం కర్కపట్లలోని జోడాస్ ఎక్స్‌పోయిమ్ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీలో అనుమతి లేకుండా తయారు చేసిన యాంటీబయాటిక్స్ మందులను బుధవారం డ్రగ్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ మందులను రష్యాకు ఎగుమతి చేస్తున్నారనే సమాచారంతో డ్రగ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీరాము, డ్రగ్ ఇన్‌స్పెక్టర్ వినయ్‌సుష్మ, అధికారులు కార్తీక్ శివ చైతన్య, శివతేజ, చంద్రకళ బుధవారం జోడాస్ కంపెనీలో దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో రూ.1.33 కోట్ల విలువైన యాంటీబయాటిక్స్ మందులను స్వాధీనం చేసుకున్నారు.

భుజంగరావు గైర్హాజరు.. 9న విచారణ

హైదరాబాద్/నాంపల్లి క్రిమినల్ కేసులో, నవంబర్ 27 (నమస్తే తెలంగాణ): ఫోన్‌ట్యాపింగ్ కేసులో అదనపు ఎస్పీ భుజంగరావు బుధవారం కోర్టుకు గైర్హాజరు కాగా, ఆయన తరఫున న్యాయవాది గైర్హాజరు పిటిషన్ దాఖలు చేశారు. ఆ పిటిషన్‌ను అంగీకరించిన కోర్టు విచారణను డిసెంబర్ 9కి వాయిదా వేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

గ్రామాభివృద్ధి కమిటీలపై చర్యలు తీసుకోండి

డీజీపీకి రాష్ట్ర బీసీ కమిషన్ లేఖ

హైదరాబాద్, నవంబర్27 (నమస్తే తెలంగాణ): గ్రామాభివృద్ధి కమిటీల పేరిట బీసీలను సామాజిక బహిష్కరణకు గురిచేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని డీజీపీకి రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ లేఖ రాశారు. గ్రామాభివృద్ధి కమిటీల పేరుతో బీసీ వర్గాలను సామాజిక బహిష్కరణకు గురిచేస్తున్న ఉదంతాలు తమదృష్టికి వచ్చాయని వివరించారు.

వనభోజనాల పేరిట దోపిడీ కుట్ర?

నిర్ణయంపై ఆర్టీసీ జేఏసీ మండిపాటు

హైదరాబాద్, నవంబర్ 27 (నమస్తే తెలంగాణ): కార్తీకమాసం వనభోజనాల పేరిట టీజీఎస్ఆర్టీసీ మేనేజ్‌మెంట్ భారీ దోపిడీకి తెరతీసిందని ఆర్టీసీ జేఏసీ ఆగ్రహం చేసింది. ఈ మేరకు జేఏసీ చైర్మన్ అశ్వత్థామరెడ్డి, కన్వీనర్ నరేందర్ బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు. కార్మికులు ఎవరూ కోరుకోనప్పటికీ వన భోజనాల పేరిట రూ.1.20కోట్ల దోపిడీకి మేనేజ్‌మెంట్ ప్రయత్నిస్తున్నదని ధ్వజమెత్తారు. ఈ నిర్ణయంపై రాష్ట్ర ప్రభుత్వం కూడా స్పందించాలని, విచారణ జరిపి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

రిజర్వేషన్లకు వ్యతిరేకంగా వాజ్యాలు అన్యాయం

- ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీ కృపాకర్ మాదిగ

రవీంద్రభారతి, నవంబర్ 27: ఎస్సీ రిజర్వేషన్ల హేతుబద్ధీకరణకు వ్యతిరేకంగా కొందరు మాలలు ఉన్నత న్యాయస్థానాల్లో వాజ్యాలు వేయడం సామాజిక అన్యాయమని, ఇదీ అంబేద్కర్ సామాజిక న్యాయస్ఫూర్తికి విరుద్ధమని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి పీ కృపాకర్ మాదిగ అన్నారు. బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపయ్య మాదిగ, తెలంగాణ మాదిగ దండోర వ్యవస్థాపక అధ్యక్షుడు చింత స్వామి మాదిగతో కలిసి ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోని 20 మాదిగ, ఎస్సీ ఉపకులాల సంఘాల నాయకులు, ప్రతినిధులు డిసెంబర్ 14లోగా ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ఏకసభ్య కమిషన్ ముందు పిటిషన్ దాఖలు చేయాలని కోరారు.

దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayindia
ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై చూడవచ్చును.

టెండరు నోటీస్

భారత రాష్ట్రపతి తరపున సీనియర్ డివిజినల్ సిగ్నల్ & టెలికాం ఇంజినీర్, సికింద్రాబాద్ డివిజన్, దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ వారు దిగువ పనుల కొరకు 16-12-2024 మరియు 17-12-2024 న 15.00 గంటల వరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా బహిరంగ టెండర్లు కోరుచున్నారు.

1. **టెండరు నం.** C_SG_36_ 530, **తేది:** 25-11-2024. **పని పేరు:** 12 నెలల కాలానికి ఎస్‌సి డివిజన్‌లో ADSTE/VKB & ADSTE/BIDR సబ్ డివిజన్‌లో సిగ్నల్ మెయింటెనెన్స్ అసెట్స్‌కు మరమ్మతులు చేపట్టుట. **సుమారు విలువ:** రూ. 70,82,783.15, **బిడ్ సెక్యూరిటీ/ బయానా:** రూ. 1,41,700/-, **టెండరు బుక్ ధర:** రూ. 0/-.
2. **టెండరు నం.** C_SG_36_ 531, **తేది:** 26-11-2024. **పని పేరు:** SC-WD సెక్షన్‌లో GM/SCR వార్షిక తనిఖీకి సంబంధించి సిగ్నలింగ్ అరేంజిమెంట్స్. **సుమారు విలువ:** రూ. 56,31,526.50, **బిడ్ సెక్యూరిటీ/బయానా:** రూ. 1,12,600/-, **టెండరు బుక్ ధర:** రూ. 0/-

తదుపరి వివరాలకు వెబ్‌సైట్ **www.ireps.gov.in** ను దర్శించండి. బిడ్ సెక్యూరిటీ/ బయానా GCC 2022 ప్రకారం చెల్లించాలి. ***IRSGCC-2022** ప్రకారం, ఇ-టెండరు ఫారాలు టెండరుదారులు అందరికి ఉచితంగా జారీచేయ బడును **(Ref: IRGCC 2022 పార్ట్-I, క్లాజ్-3)**

సీనియర్ డివిజినల్ సిగ్నల్ & టెలికాం ఇంజినీర్/ CO-ORD/ సికింద్రాబాద్

PUB1178

ఇ-టెండర్ నోటీస్ నం. 25-2024 తేది: 27.11.2024

దిగువ తెలిపిన పనుల కొరకు సీనియర్ డివిజనల్ ఇంజనీర్/కోఆర్డినేషన్/గుంతకల్ వారు భారత రాష్ట్రపతి తరపున ఇ-టెండర్లు కోరుతున్నారు. ముగింపు తేది మరియు సమయం: 24.12.2024న 15.00 గం.లకు.

1. **టెండరు నం.** Engg-GTL-Co-ord-1735 **పని వివరణ:** గుంతకల్ డివిజన్ : గుంతకల్-క్వాలిటీ Inn రైల్వే హై స్కూల్ (Em), పొటెన్షియల్ ఎస్టాబ్లిష్‌మెంట్‌తో రైల్వే స్కూల్ రివైవల్. **ప్రకటిత విలువ:** రూ. 1,56,74,237.00, **బయానా:** రూ. 2,28,400.00
2. **టెండరు నం.** Engg-GTL-West-1736, **పని వివరణ:** గుంతకల్ డివిజన్ : CRS/TPTY- స్పెసిఫికేషన్ నం. COFMOW/CNC/PWL/2020 ప్రకారం CNC పోర్టల్ వీల్ లాథెకు సంబంధించి సైజు 16x15 mtr కొత్తషెడ్ నిర్మాణం. **ప్రకటిత విలువ:** రూ. 56,43,289.31, **బయానా:** రూ. 1,12,900.00
3. **టెండరు నం.** Engg-GTL-North-1737, **పని వివరణ:** గుంతకల్ డివిజన్ : GY-WD సెక్షన్‌లో కి.మీ. 466/1-5 వద్ద ప్రస్తుతమున్న Br.No. 902 A (RUB)LC 190 వద్ద డ్రైనేజ్ అరేంజ్‌మెంట్‌కు ప్రతిపాదిత మెరుగుదలలు. **ప్రకటిత విలువ:** రూ. 1,61,42,375.40, **బయానా:** రూ. 2,30,700.00
4. **టెండరు నం.** Engg-GTL-South-1738, **పని వివరణ:** గుంతకల్ డివిజన్ : RU-KDP & GDR-TPTY సెక్షన్: 20కి.మీ. ఫెన్సింగ్ పొడవున (ఫేజ్-I) బెజినల్ 2000తో హై టెన్సైల్ స్టీల్ వైర్ కోటెడ్‌తో ఫిక్స్‌డ్ నాట్ ఫెన్సింగ్ ఉపయోగించి మరియు 130 Kmph కొరకు ట్రాక్ పొడవున సేఫ్టీ ఫెన్సింగ్/బౌండరీ వాల్. **ప్రకటిత విలువ:** రూ. 5,08,41,717.96, **బయానా:** రూ. 4,04,200.00
5. **టెండరు నం.** Engg-GTL-South-1739, **పని వివరణ:** గుంతకల్ డివిజన్ : DEN/ South/ GTL అధికార పరిధిలో, LC రోడ్ సర్ఫేసెస్, గేట్ లాడ్జీలు, టాయిలెట్లు, బారికేడింగ్ హైట్ గేజ్‌లు మరియు ఇండికేటర్ బోర్డ్స్ మొ. మెరుగుదల. **ప్రకటిత విలువ:** రూ. 2,45,67,342.4, **బయానా:** రూ. 2,72,800.00
6. **టెండరు నం.** Engg-GTL-South-1740, **పని వివరణ:** గుంతకల్ డివిజన్ : SW-I: ADEN/RJP అధికార పరిధిలో, KOU, RJP మరియు NRE స్టేషన్ల వద్ద స్టాఫ్ క్వార్టర్స్ మరియు సర్వీస్ బిల్డింగ్స్‌కు మరమ్మతులు. SW-II: ADEN/RJP సబ్ డివిజన్‌లో MRM, BLPE, SF, OBVP, PMT, HAQ, NRE, VNM స్టేషన్ల వద్ద సర్వీస్ బిల్డింగ్స్‌కు వాటర్ సప్లై అరేంజిమెంట్స్‌కు మరమ్మతులు. SW-III: SSE/P.Way/KOU & ADEN/RJP సబ్ డివిజన్ NRE సెక్షన్లలో కట్టింగ్స్‌లో ట్రాక్స్ విజిబిలిటి మెరుగుపరుచుటకు రాక్స్ & ఎర్త్ హీప్స్ తొలగించు, UP & DN మెయిన్ లైన్స్ మధ్య కట్టింగ్స్‌తో వాల్‌లో సైడ్ డ్రెయిన్ల ప్రతిపాదిత నిర్మాణం. **ప్రకటిత విలువ:** రూ. 3,11,04,888.72, **బయానా:** రూ. 3,05,500.00

ఏదేని సవరణ ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేయబడును

డివిజినల్ రైల్వే మేనేజర్/పనులు/గుంతకల్

PUB1179

టెండరు ప్రకటన నం. 17-Mech-HSK-CRS-TPT-24-25 తేది: 26-11-2024

దిగువ తెలిపిన పనుల కొరకు ప్రముఖ కాంట్రాక్టర్ల నుండి చీఫ్ వర్క్‌షాప్ మేనేజర్, క్యారేజ్ రిపేర్ షాప్, తిరుపతి, దక్షిణ మధ్య రైల్వే వారు భారత రాష్ట్రపతి తరపున IREPS ద్వారా ఓపెన్ టెండర్లు కోరుతున్నారు.

1. **టెండరు నం.** 19-Mech-HSK-CRS-TPT-24-25, **తేది:**26-11-2024. **పని వివరణ:** CRS/TPTY హౌస్ కీపింగ్ కార్యకలాపాలు. **అంచనా విలువ:** రూ. 4,27,52,333.06 (నాలుగు కోట్ల ఇరవై ఏడు లక్షల యాభై రెండు వేల మూడు వందల ముప్పై మూడు రూపాయల ఆరు పైసలు మాత్రమే) **బిడ్ సెక్యూరిటీ:** రూ. 3,63,800/-(మూడు లక్షల అరవై మూడు వేల ఎనిమిది వందల రూపాయలు మాత్రమే) **టెండరు ఫారం ధర:** రూ. 10,000/-, **పూర్తిచేయు కాలం:** సర్వీస్ ప్రారంభ తేదీ నుండి 600 పని రోజులు.
1. **వివరణ:** టెండరు బాక్స్ ముగింపు **సమయం:** 11.00 గం. **తేది:** 18-12-2024

చీఫ్ వర్క్‌షాప్ మేనేజర్, CRS, తిరుపతి

PUB1182

నెం. NW/148/WIII/Tender Notice/ 2024-25, తేది: 26.11.2024

టెండర్ వివరాలు **www.ireps.gov.in**లో ఇంతకుముందే అప్‌లోడ్ చేయబడినవి.

1. **టెండర్ నెం.** T-202425-2-064, **అథారిటీ:** కో-ఆర్డ్, **పని వివరణ:** DEN/NE/NED (ADEN/అకోల సెక్షన్ మాత్రమే) అధికార పరిధిలో సర్వీస్ బిల్డింగ్ మరియు స్టాఫ్ క్వార్టర్స్‌కు మరమ్మతులు. **టెండర్ విలువ:** రూ. 7409943.54/-, **బయానా:** రూ. 148200.00, **పూర్తి చేయు కాలం:** పన్నెండు నెలలు, **టెండర్ ఫారం ధర:** రూ.0/-
2. **టెండర్ నెం.** T-202425-3-065, **అథారిటీ:** కో-ఆర్డ్, **పని వివరణ:** SNSI, MMR, TR, RGO, PSD, KAJG, LSR, POZ, DLB, AWB, MKDD, CTH, KMV & NSL: ADEN/AWB సెక్షన్‌లో ఒక సంవత్సర కాలానికి రైల్వే OH ట్యాంకులలోకి పంపింగ్‌తో సహా, ప్రైవేట్ ఏజెన్సీచే రోడ్ ట్యాంకర్స్ ద్వారా త్రాగునీరు సరఫరా మరియు రవాణా. **టెండర్ విలువ:** రూ. 5398610.10, **బయానా:** రూ. 108000.00, **పూర్తి చేయు కాలం:** పన్నెండు నెలలు, **టెండర్ ఫారం ధర:** రూ.0/-
3. **టెండర్ నెం.** T-202425-2-066, **అథారిటీ:** కో-ఆర్డ్, **పని వివరణ:** DEN/NE/NED (ADEN/NED సెక్షన్ మాత్రమే) అధికార పరిధిలో సర్వీస్ బిల్డింగ్ మరియు స్టాఫ్ క్వార్టర్స్‌కు మరమ్మతులు. **టెండర్ విలువ:** రూ. 8057011.89/-, **బయానా:** రూ. 161200.00, **పూర్తి చేయు కాలం:** పన్నెండు నెలలు, **టెండర్ ఫారం ధర:** రూ.0/-

టెండర్ నెం. T-202425-2-064, T-202425-3-065, T-202425-2-066.

ఇదే తరహా పనులు (50 లక్షల కంటే ఎక్కువ వ్యయం కొరకు): ఏదేని సివిల్ ఇంజినీరింగ్ పనులు(ట్రాక్/జోనల్ పనులు మినహా).

పైన తెలిపిన టెండర్ 20.12.2024న 15.00 గం.కు ముగించబడును.

Sr. DEN/Co-ord/నాందేడ్

PUB1180

టెండరు ప్రకటన నం. LGD/L/06/2024-25/OT తేది: 25-11-2024

టెండరు నం. LGD/L/06/2024-25/OT-E-Tender-ముగింపు తేది: 17-12-2024న 15.00 గంటలకు సంబంధించి భారత రాష్ట్రపతి తరపున వ్యవహరిస్తున్న Dy. CEE/LGDS వారు ఇ-టెండర్లు కోరుతున్నారు. బిడ్డర్లు ముగింపు తేది మరియు సమయం వరకు మాత్రమే తమ ఒరిజినల్ /రివైజ్డ్ బిడ్లను దాఖలు చేయగలుగుతారు. ఈ టెండరుకు సంబంధించి మాన్యువల్ ఆఫర్లు అనుమతించ బడవు మరియు ఏదేని అటువంటి మాన్యువల్ ఆఫర్ స్వీకరించినప్పటికీ తిరస్కరించబడుతుంది.

కాంట్రాక్టర్లు బయానా (బిడ్ సెక్యూరిటీ) నిమిత్తం ఈ టెండరుకు సంబంధించి ఇ-పేమెంట్ గేట్‌వే ద్వారా నగదులో గానీ లేదా భారతదేశంలోని షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్ నుండి బ్యాంక్ గ్యారంటీ బాండ్‌గా దాఖలు చేయుట లేదా టెండరు డాక్యుమెంట్లలో తెలిపిన విధంగా చెల్లింపులు చేయుటకు అనుమతించ బడతారు. బ్యాంక్ గ్యారంటీ బాండ్ అనుబంధం-M ప్రకారం ఉండాలి మరియు బిడ్ చెల్లుబాటు గడువు దాటి 60 రోజుల కాల వ్యవధి కొరకు చెల్లుబాటులో ఉండాలి. ఒరిజినల్ బ్యాంక్ గ్యారంటీ బిడ్స్ దాఖలు గడువు 5 పని రోజుల లోగా టెండరు డాక్యుమెంట్‌లో సూచించిన ప్రకారం నామినేట్ చేయబడిన అధికారికి స్వయంగా అందజేయాలి. ఇ-టెండరింగ్ పోర్టల్ (IREPS)లో బిడ్‌తో బి.జి. స్కాన్ చేసిన కాపీ దాఖలు చేయనట్లయితే మరియు/ లేదా నిర్దిష్ట కాల వ్యవధిలోగా ఒరిజినల్ బి.జి. దాఖలు చేయనట్లయితే బిడ్ వెంటనే తిరస్కరణకు దారితీస్తుంది.

1. **టెండరు నంబర్:** LGD/L/06/2024-25/OT. **పని వివరణ:** CWS/LGD వద్ద కోచ్‌లలో FRP త్రూ స్థానంలో RMPU దిగువ ఎస్ఎస్ మెటల్ త్రూ ఏర్పాటు (విద్యుత్ ఏర్పాట్లు). **ప్రకటిత విలువ:** రూ. 69,93,001/- (అరవై తొమ్మిది లక్షల తొంభై మూడు వేల ఒక్క రూపాయలు మాత్రమే), **బిడ్ సెక్యూరిటీ:** రూ. 1,39,900/-, **పూర్తి చేయు కాలం:** అంగీకార పత్రం జారీ తేదీ నుండి 12 నెలలు, **ముగింపు తేది:** 17-12-2024న 15.00గం.
1. **వెబ్‌సైట్ వివరాలు:** www.ireps.gov.in
2. **టెండరు పూర్తి వివరాలు చూసేందుకు నోటీసు బోర్డ్ ప్రదేశం:** డిప్యూటీ చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజినీర్ కార్యాలయం, క్యారేజ్ వర్క్‌షాప్, లాలాగూడ, సికింద్రాబాద్-500017.

డిప్యూటీ చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజినీర్, CWS, క్యారేజ్ వర్క్‌షాప్, లాలాగూడ,

A1508

PUB1181

తదుపరి టెండరు నిబంధనలు/వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం వెబ్‌సైట్ https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in దర్శించండి